# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 తేది.25.04.2015.

నేపాల్ లో సంభవించిన భూకంపం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ పౌరులను సురక్షితంగా తిరిగి రప్పించడానికి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ అధికారులు, విదేశాంగ శాఖ సమన్వయంతో ఈ పనులు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున సిఎంఒ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. నేపాల్ లోని భారత రాయబారి రంజిత్ రే తో సంప్రదింపులు జరిపి, పరిస్థితి తెలుసుకుంటున్నారు. శనివారం రాత్రి దాకా అందిన సమాచారం ప్రకారం ఖాట్మండులో 28 మంది తెలంగాణ టూరిస్టులున్నారు. భరత్ పూర్ మెడికల్ కాలేజీలో కూడా దాదాపు 40 మంది తెలలంగాణ పిల్లలున్నట్లు సమాచారం అందింది. వారిని సురక్షితంగా తెలంగాణ తీసుకురావడానికి, ప్రస్తుతం అక్కడ వారికి పునరావాసం ఏర్పాట్లు చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

---

సిపిఆర్ఒ టు సిఎం